

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ శ్రీచక్ర న్యూస్ టీవీని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్, షేర్ చేయండి.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 345 | కర్నూలు | సోమవారం, 29 ఏప్రిల్ 2024

పేజీలు 05 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad




# కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో వారాహి విజయభేరి సభ



జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరంలో వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... జగన్ వంటి వ్యక్తులు వారిపై ఉన్న కేసుల గురించి మాట్లాడడానికి, అనంతబాబు వంటి హత్య చేసిన వ్యక్తుల గురించి మాట్లాడడానికే ప్రధాని మోదీ వద్దకు వెళతారని విమర్శించారు. కానీ మోదీ అలాంటి వారికి గౌరవం ఇవ్వరని, కానీ తాను వెళితే మోదీ ఎంతో గౌరవం ఇస్తారని పవన్ వెల్లడించారు. ప్రధాని మోదీ వద్ద తాను ధైర్యంగా మాట్లాడగలనని, మోదీ వద్ద మాట్లాడాలంటే జగన్ కు భయం అని ఎద్దేవా చేశారు. జగన్ వంటి వ్యక్తులను మోదీ కచ్చితంగా శిక్షిస్తారని పవన్ పేర్కొన్నారు. తనకు లంచాల సొమ్ము, అవినీతి సొమ్ము అవసరం లేదని, తాను ఒక సినిమా చేస్తే కోట్లు వస్తాయని అన్నారు. యువతకు మెరుగైన భవిష్యత్తు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వస్తే యువత జీవితాలు బాగుపడతాయని అన్నారు. 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు, మూడున్నరేళ్లు సీఎంగా పనిచేసిన కిరణ్ కుమార్ రెడ్డి మన కూటమిలో ఉన్నారు... దశాబ్దకాలంగా పోరాడుతున్న నేను ఉన్నాను... మాకు అండగా నిలబడండి... రాష్ట్రం కోసం పనిచేసే బాధ్యత తీసుకుంటాం అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ఈ నెల 30 నుంచి నారా లోకేశ్ సుడిగాలి పర్యటన

- యువగళం పాదయాత్రను విజయవంతంగా నిర్వహించిన లోకేశ్
- ఈ నెలాఖరు నుంచి ఎన్నికల కదనరంగంలోకి అడుగుపెట్టనున్న టీడీపీ యువనేత
- యువతను ఎన్నికలకు సంసిద్ధం చేయడమే లక్ష్యంగా పర్యటన



ఎన్నికల దిశగా ప్రజలను చైతన్యం చేస్తూ యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీ.ల మేర పాదయాత్ర చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్... ఈనెల 30 నుంచి ఎన్నికల కదనరంగంలోకి అడుగు పెట్టబోతున్నారు. ఎన్నికలకు యువతను సంసిద్ధం చేయడమే లక్ష్యంగా లోకేశ్ రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో వారం రోజుల పాటు సుడిగాలి పర్యటన చేయనున్నారు. ఏప్రిల్ 30న ఒంగోలులో ప్రారంభం కానున్న లోకేశ్ పర్యటన... మే 6న ఏలూరు వరకు కొనసాగనుంది. ఈనెల 30న ఒంగోలు, మే 1న నెల్లూరు, 2న రాజంపేట, 3న కర్నూలు, 4న నంద్యాల, 5న చిత్తూరు, 6న ఏలూరులో యువగళం సభలు కొనసాగుతాయి. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు యువతతో సాగే ముఖాముఖి సమావేశాల్లో యువతీయువకుల సందేహాలను లోకేశ్ నివృత్తి చేస్తారు. యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేశ్ యువతతో నిర్వహించిన 'హలో లోకేశ్' కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. అదే తరహాలో కొనసాగే యువగళం సభలకు భారీ ఎత్తున యువతీయువకులు హాజరయ్యే అవకాశం ఉండటంతో కూటమి ఆధ్వర్యంలో విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజూ ఓ పార్లమెంటు కేంద్రంలో నిర్వహించే ఈ ముఖాముఖి సమావేశాల్లో... రాబోయే ఎన్నికల్లో యువత నెరవేర్చాల్సిన బాధ్యతపై దిశానిర్దేశం చేయనున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు తాము ఏ విధంగా భరోసా కల్పిస్తామో లోకేశ్ వివరిస్తారు. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల ద్వారా అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన, ఉద్యోగం వచ్చేవరకు యువగళం పేరుతో ప్రతినెలా 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి వంటి హామీలపై యువతకు అవగాహన కల్పిస్తారు.

## వరంగల్, హన్మకొండలో బీఆర్ఎస్ రోడ్ షో

### హాజరైన కేసీఆర్



లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్, హన్మకొండలో నిర్వహించిన రోడ్ షోకు కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కడియం శ్రీహరిపై ధ్వజమెత్తారు. స్టేషన్ ఘన్ పూర్ నుంచి ఒకాయనకు టికెట్ ఇచ్చాం, డిప్యూటీ సీఎం పదవి ఇచ్చాం... కానీ ఇప్పుడు ఎందుకు పార్టీ మారాడు? కడియం శ్రీహరి తన రాజకీయ జీవితాన్ని శాశ్వతంగా సమాధి చేసుకున్నాడు అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి, మరో మూడు నెలల్లో స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక ఖాయం అని, మన రాజయ్య ఎమ్మెల్యే అవడం తథ్యం అని కేసీఆర్ పేర్కొన్నారు. రాజయ్య గెలుపు ద్రోహులకు గుణపాఠం అవుతుందని అన్నారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి జైళ్ల పేరు చెప్పి బెదిరిస్తున్నారని, ఇలాంటి బెదిరింపులకు తాను భయపడబోనని కేసీఆర్ స్పష్టం చేశారు. నేను జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా విపక్షాలపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

## చెన్నైలో సీఎస్కేతో మ్యాచ్... టాస్ గెలిచిన సన్ రైజర్స్

ఐపీఎల్ టోర్నీలో పాట్ కమిన్స్ నాయకత్వంలో మెరుగైన ఆటతీరు కనబరుస్తున్న సన్ రైజర్స్ హైదరాబాద్ ఇవాళ మరో కీలక మ్యాచ్ కు సిద్ధమైంది. నేడు చెన్నై సూపర్ కింగ్స్ తో సన్ రైజర్స్ తలపడుతోంది. ఈ మ్యాచ్ కు చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా నిలుస్తోంది. గత మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేతిలో పరాజయం పాలైన సన్ రైజర్స్ నేడు చెన్నై సూపర్ కింగ్స్ పై గెలిచి తీరాలన్న కసితో ఉంది. టాస్ గెలిచిన సన్ రైజర్స్ సారథి కమిన్స్ లక్ష్యఛేదనకు మొగ్గుచూపాడు. మొన్న ఆర్సీబీతో మ్యాచ్ లో ఛేజింగ్ లో విఫలం కావడంతో, ఛేజింగ్ లోనూ నిరూపించుకోవాలన్న ఉద్దేశంతోనే సన్ రైజర్స్ ఇవాళ కావాలని ఫీల్డింగ్ ఎంచుకున్నట్టు తెలుస్తోంది. కాగా, ఈ మ్యాచ్ లో సన్ రైజర్స్ లెగ్ స్పిన్నర్ మయాంక్ మార్కండే ఆడడంలేదు. అటు, చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ఈ మ్యాచ్ కోసం ఎలాంటి మార్పులు లేవు.



# సిలంబం వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



**కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :**

కర్నూలు నగరంలోని మున్సిపల్ హై స్కూల్ మైదానంలో సిలాంబం వేసవి శిక్షణ శిబిరాన్ని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిలంబం క్రీడా మన దేశానికి సంబంధించిన ప్రాచీన క్రీడా అని ఆయన అభివర్ణించారు .ఈ క్రీడను సాధన చేయడం వల్ల క్రీడాకారుల్లో శ్వాసపై నియంత్రణ పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు. తద్వారా మనిషిలో ఏకాగ్రత, మానసిక, శారీరక ఆరోగ్య సామర్థ్యం పెరిగి చదువులోనూ రాణించే అవకాశం ఉందని వివరించారు. వేసవి మండుటెండల వల్ల వడదెబ్బకు గురి కావడంతో పాటు శరీరంలో తేమ శాతం తగ్గి మూత్రపిండాల వైఫల్యం వంటి ప్రాణాంతక పరిస్థితులు కూడా ఎదుర్కోవలసి వస్తుందని వివరించారు. కర్నూలు నగరంలో క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు రాఘవేంద్ర పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యం




**పెద్దకడబూరు, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :**

బహుజనులకు రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యమని బీఎస్పీ కర్నూలు ఎంపీ అభ్యర్థి మంచాల లక్ష్మీనారాయణ, మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి సామేలు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరు మండలంలోని హెచ్ మురవణి గ్రామంలో బీఎస్పీ తరుపున ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో బీఎస్పీ గుర్తు ఏనుగుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. రాజ్యాంగ రక్షణ బీఎస్పీ ధ్యేయమని, రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయాలంటే బహుజన సమాజ్ పార్టీ ద్వారా బెహన్ కుమారి మాయావతి ఈ దేశ ప్రధానమంత్రి పీఠం అవరోధించాలని సూచించారు. ఎన్డీఏ ప్రభుత్వం దళితులు, క్రైస్తవులు, ముస్లింలపైన చేస్తున్న అరాచకాలను, అత్యాచారాలకు ముగింపు పలకాలంటే ఈ దేశ పౌరులు ఏనుగు గుర్తుపై ఓటు వేసి బీఎస్పీని ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు చిన్న మహాదేవ, బాలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ ప్రక్రియను పూర్తి చేయండి





- **జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**

**కర్నూలు, ఏప్రిల్, 28(శ్రీచక్ర) :**

సాధారణ ఎన్నికలు-2024 కు సంబంధించిన బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను అదేశించారు. స్థానిక ఎన్ఆర్ పేటలోని ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణ కార్యాలయంలో సాధారణ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ ప్రక్రియను కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవ తేజతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు - 2024 కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంటు స్థానాలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ కు అవసరమైన ముడి సరకు, సిబ్బంది, విద్యుత్ కు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రింట్ మరియు స్టేషనరీ కమీషనర్ ను అడుగగా బ్యాలెట్ పేపర్ కు అవసరమైన ముడి సరకు, ప్రింటింగ్ కు అవసరమైన సాంకేతిక సిబ్బంది 150 మంది వరకు ఉన్నారని సంబంధిత అధికారి జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. అదే విధంగా నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తి అయిన తరువాత అన్ని జిల్లాల నుంచి ఫైనల్ అయిన అభ్యర్థుల పేర్లు, గుర్తుల జాబితాను అందిన వెంటనే ప్రింటింగ్ ప్రక్రియను పూర్తి చేసి అన్ని జిల్లాలకు బ్యాలెట్ పేపర్లను పంపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవ తేజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కల్యాణి, ప్రింట్ అండ్ స్టేషనరీ కమీషనర్ కిషోర్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎల్.మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దు





**వైసీపీ నేతలు**

**పెద్దకడబూరు, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :**

టీడీపీ అధినేత చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, మాజీ ఎంపీపీ రఘురామ్ స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరు మండలంలోని హెచ్ మురవణి గ్రామంలో వైసీపీ నాయకులు దేవదానం, పరమేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్నా, అవ్వాతాతలకు ప్రతి నెల ఒకటో తారీఖునే ఇంటి వద్దకే పింఛన్ రావాలన్నా, పథకాల పంపిణీలో అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్నా మే 13న జరిగే ఎన్నికల్లో వైసీపీ గుర్తు ఫ్యాన్ కు రెండు ఓట్లు వేయాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మి సైకిల్ కు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని సూచించారు. చంద్రబాబు ప్రకటించిన ఆరు గ్యారంటీలు కాదని, ఆరు మోసాలేనని ఎద్దేవా చేశారు. ఏ కష్టమొచ్చినా నేనున్నానంటూ వెన్నంటి ఉండే బాలనాగిరెడ్డిని నాల్గోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు విజేంద్రరెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకయ్య, కేపీ యల్లప్ప, ముక్కరన్న, అర్లప్ప, ఉరుకుందు, గోవిందు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైసీపీలోకి టీడీపీ మాజీ సర్పంచ్ జగన్నాథ్ రెడ్డి చేరిక

**మంత్రాలయం, ఏప్రిల్ 28,(శ్రీచక్ర) :**

మంత్రాలయం మండలం పరిధిలోని కల్లుదేవకుంట లో మాజీ సర్పంచ్ బైటింటి జగన్నాథ్ రెడ్డి, రామకోటి రెడ్డి,రమకాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, లక్మికాంత్ రెడ్డి, తో పాటు మరో కొందరు ఆదివారం వైసీపీలోకి చేరారు. వీరితో పాటు కురువ నాగప్ప, కురువ సాయి బతుకప్ప, కురువ లింగప్ప, చంద్ర, రామాంజనేయులు, భీమేష్, వేణు, లింగప్ప, హానుమంతు, సుంకప్ప, శరణప్ప, సత్యనారాయణ, కొండ, జయరాముడు, పెద్ద సిద్ధప్ప, చుక్క హానుమంతు, చుక్క లింగప్ప, చుక్క రవి, చుక్క మల్లికార్జున, చుక్క శివ, గణదాళం భీమయ్య, గణదాళం రామయ్య, కె. శివ, రంగయ్య, కె. హుస్సేన్, కె. చిన్న మల్లయ్య, కె. రమేష్, కె. రంగన్న, కె. రామ్మోహన్, రామచంద్ర, కె. రాఘవేంద్ర, పూజారి ఈరన్న, పూజారి రంగయ్య, పూజారి గిడ్డయ్య, పూజారి ఈరన్న, ఈడిగ తరుణ్, గడ్డం రంగయ్య, గడ్డం భీమయ్య, కె. మల్లయ్య, కె. శివ, కె. హనుమంతు, కె. రామలింగడు, కె. భీమేష్, కె. నాగరాజు, కె. దివాకర్, చుక్క మల్లయ్య, చుక్క భీమయ్య, చాకలి అశోక్, బోయ ఖాసీం, తలారి చిన్న రాం, బావి గడ్డ హానుమంతు, నాగన్న, రవి, బెళగంటి రంగస్వామి, తలారి హానుమప్పతో పాటు 100 మంది టీడీపీ ని వీడి వైఎస్సార్సీపీ లోకి చేరారు. పార్టీలోకి చేరిన నాయకులు, కార్యకర్తలకు టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి , వైఎస్సార్ సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గెలుపు కు తమ



వంతు కృషి చేస్తామని పార్టీలోకి చేరిన నాయకులు, కార్యకర్తలు హామీ ఇచ్చారు.అంతకు ముందు పెద్దాయన, యువ నేత కు బస్టాండ్ నుంచి చావిడి వరకు డ్రమ్స్ మోతల మధ్య ఘన స్వాగతం పలికారు. వీరితో పాటు రిటైర్డ్ తహసీల్దార్ వర్మ సార్, పెద్దకడబూరు మండల అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, కాంత రెడ్డి, బూదూరు లక్ష్మి నారాయణ రెడ్డి, పెద్దకడబూరు మాజీ ఎంపీపీ రఘురామ్, ఉరుకుంద వీరన్న స్వామి దేవస్థానం ట్రస్టు సభ్యులు విజయింద్ర రెడ్డి, పెద్దకడబూరు సర్పంచ్, వైస్సార్సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, చెట్నహాళ్లి ఉప సర్పంచ్ వీరనాగప్ప, తదితరులు ఉన్నారు.

# వైసీపీని గెలిపిస్తే రాష్ట్రంలో బ్రతకలేం..





- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్
- వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు

**కర్నూలు, ఏప్రిల్ 28(శ్రీచక్ర):**

వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకుంటే రాష్ట్రంలో బ్రతకలేని పరిస్థితులు వస్తాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని ఆయన కార్యాలయంలో 5వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం కొత్తపేట, గొలిగేరికి చెందిన జావిద్ ఆధ్వర్యంలో యువత, మహిళలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బి. క్యాంపుకు చెందిన వైసీపీ నాయకుడు అక్బర్ సోదరుడు మహమ్మద్ వైసీపీని వీడి టిడిపిలో చేరారు. అనంతరం 22వ వార్డుకు చెందిన దేవేంద్ర, కుమార్ బృందాలు టిడిపిలో చేరాయి. అనంతరం 48వ వార్డు రోజా ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకుడు మునీర్ భాయ్ బ్రదర్స్, అంజాద్, అన్నులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. వైసీపీ పాలనలో పేద, మధ్య తరగతి ప్రజలు జీవనం సాగించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. ఎటుచూసినా సమస్యలే ఉన్నాయని, సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని తెలిపారు. సంక్షేమం పేరుతో ఒకవైపు డబ్బులు ఇస్తూనే పన్నులు, నిత్యవసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీల పేరుతో మరోవైపు డబ్బులు లాగేసుకుంటున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే ప్రజల జీవితాలు బాగుపడతాయన్నారు. రాష్ట్రంలో మెరుగైన పాలన అందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలందరికీ రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని అర్థమైపోయిందన్నారు. ఇక అభివృద్ధి చేయని ఆ పార్టీలో ఉండటం నాయకులకు సైతం ఇష్టం లేదన్నారు. అందుకే వైసీపీ నాయకులు సైతం తమ పార్టీవైపు ఆకర్షితులవుతున్నారన్నారు. ఇక కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు. కుల, మతాలకు అతీతంగా తాను సేవ చేస్తానని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పథకాలు అర్హులకు అందాలంటే స్థానికంగా తాను ఎమ్మెల్యేగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక.. గత తమ ప్రభుత్వ హయాంలో ఉన్న పథకాలన్నింటినీ తిరిగి అమలుపరుస్తామని తెలిపారు. ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి భవన నిర్మాణరంగానికి ఊపిరిపోస్తామని ఆయన అన్నారు. వైసీపీ ఏం అభివృద్ధి చేయనందుకే కర్నూల్లో అభ్యర్థిని మార్చేసిందన్నారు. తాను 6 గ్యారెంటీలు అమలుచేస్తానని చెబుతూ ప్రజలను ఓట్లు అడుగుతున్నట్లు టి.జి భరత్ చెప్పారు. ప్రజలంతా తనకు మూకుమ్మడిగా ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి అర్షద్, టిడిపి నేతలు మన్సూర్ ఆలీఖాన్, లక్కీటూ గోపి యాదవ్, శ్రీధర్, దేవా, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



## రజకులకు అండగా ఉంటాం



- ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు
- రజకుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న దువ్వారపు, టి.జి భరత్

**కర్నూలు, ఏప్రిల్ 28(శ్రీచక్ర):**

రజకుల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అన్నారు. ఆదివారం రజకుల ఆత్మీయ సమావేశంలో ఆయన కర్నూలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్ని కులాలు, మతాల వారిని సమానంగా గౌరవిస్తుందని తెలిపారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. తమ ప్రభుత్వం రాగానే రజకుల సమస్యలన్నీ తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఇక కర్నూల్లో టి.జి భరత్‌ను ఎమ్మెల్యేగా, బస్తిపాటి నాగరాజును ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న టి.జి భరత్‌ను గెలిపిస్తే కర్నూలు ప్రజల కష్టాలు తీరడంతో పాటు ఈ ప్రాంతంసైతం అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ కర్నూల్లో తాను గెలిచిన తర్వాత రజకుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు తప్పకుండా కృషి చేస్తానని చెప్పారు. తన తండ్రి టి.జి వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు నిర్మించిన కమ్యూనిటీ హాల్స్‌ను ఈ వైసీపీ ప్రభుత్వం సచివాలయాలుగా మార్చేసిందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక పేద, మధ్య తరగతి ప్రజలు ఫంక్షన్లు చేసుకునేందుకు కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటుచేసే దిశలో ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి అర్షద్, రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు వెంకటేష్, రజక సంఘం నాయకులు గణేష్, లింగమయ్య, రాధమ్మ, రేణుక, భువనేశ్వరి, సూర్య నారాయణ, చంద్రశేఖర్, వెంకటేష్, రాంబాబు, శేషన్న, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో ఎండోమెంటో కమీషనర్ సత్యనారాయణ





**మంత్రాలయం, ఏప్రిల్ 28,(శ్రీచక్ర) :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం ఎండో మెంటో కమీషనర్ సత్యనారాయణ ఆదివారం మంత్రాలయం వచ్చారు. వారికి మఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు, ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసి, మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందా వనన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పీఠాధిపతులు సుభదేంద్ర తీర్థులు శేషవస్త్రం ఫల, మంత్రాక్షితలు, రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మఠంఏఏఓ మాధవ శెట్టి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ స్వామి, పిఆర్వో సహాయకులు వ్యాసరాజాచార్, బిందుమాధవచార్, కుర్డీ జయతీర్థాచార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భీమరాయస్వామి ప్రభోత్సవం

**పెద్దకడబూరు, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :**



పెద్దకడుబూరు మండలంలోని జాలవాడి గ్రామంలో వెలసిన శ్రీ భీమరాయస్వామి ప్రభోత్సవం ఆదివారం అశేష భక్తవాహిణి నడమ కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారికి ఉదయం ఆలయ అర్చకులు నాగరాజు స్వామి జలాభిషేకం, పుష్పాలంకరణ, పంచామృ తాభిషేకంలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ప్రభను పుష్పాలతో సుందరంగా అలంకరించారు. సాయంత్రం శ్రీ భీమరాయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అశేష భక్తవాహిణి నడమ ప్రభోత్సవం రమణీయంగా జరిగింది. స్వామివారి ప్రభోత్సవాన్ని తిలకించేందుకు కంబళదిన్నె, జాలవాడి జంట గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లమ్మ, ఎంపీటీసీ వెంకటేష్, ఉప సర్పంచ్ ఉసేని, గ్రామ పెద్ద విరుపాక్షిరెడ్డి, వైసీపీ నాయకులు ఆంజనేయులు, శివ, చెన్నప్ప, హనుమంతు, టీడీపీ నాయకులు ముక్కన్న, మునిస్వామి, యంకన్న, కంబగిరి, తిమ్మప్ప, శ్రీనివాసులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**నేడే శ్రీ భీమరాయస్వామి రథోత్సవం..**



జాలవాడి గ్రామంలో వెలసిన కొలిచే భక్తుల పాలిట మహిమాన్వితుడుగా వెలుగొందుతున్న శ్రీ భీమరాయస్వామి రథోత్సవం నేడు సోమవారం సాయంత్రం 6 గంటలకు జరుగనున్నట్లు ఆలయ అర్చకులు నాగరాజు స్వామి తెలిపారు. కావున చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి రథోత్సవాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## కులమత బేధాలు లేకుండా తెలుగుదేశం పార్టీని గెలిపించండి

- 13వ వార్డులో టి.జి భరత్ భరోసా యాత్ర



**కర్నూలు, ఏప్రిల్ 28(శ్రీచక్ర):**

కులమత బేధాలు లేకుండా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని 13వ వార్డులోని ప్రశాంత్ టవర్స్, నంద్యాల గేట్, మేడం కాంపౌండ్, రాజ్ విహార్ ప్రాంతంలో, కేఈ మాదన్న నగర్ లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిశారు, ప్రతి దుకాణానికి వెళ్లి దుకాణదారులతో ఆయన మాట్లాడారు. తప్పకుండా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అపార్ట్మెంట్లో నివాసం ఉండే ప్రజలందరూ మే 13వ తేదీన తరలివచ్చి ఓటింగ్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. సరైన నాయకుడు, సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ప్రతి ఒక్క ఓటు ఎంతో కీలకమని చెప్పారు. అనంతరం రాజ్ విహార్ సెంటర్లో ముస్లిం సోదరులతో ఆయన మాట్లాడుతూ కులం మతం పక్కనపెట్టి తనను గెలిపించాలన్నారు. తాము ఎలాంటి కులమత బేధాలు లేకుండా 40 ఏళ్లుగా కర్నూల్ లో సేవ చేస్తున్నట్లు చెప్పారు. తమ టీజీవి సంస్థల తరపున కొంతవరకే ప్రజాసేవ చేయగలమని అన్నారు. అధికారంలో ఉంటే ఇంకా ఎక్కువ సేవ చేసేందుకు, కర్నూలును అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని భరత్ పేర్కొన్నారు. తనకు తప్పకుండా ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, బూత్ ఇంఛార్జీలు, తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ నుంచి టీడీపీలోకి మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య



**మంత్రాలయం, ఏప్రిల్ 28,(శ్రీచక్ర) :**

మంత్రాలయం మండల పరిధిలోని మాలపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య ఆదివారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. మంత్రాలయం నియోజకవర్గం, కౌతాళం మండల కేంద్రంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో, ఉమ్మడి టీడీపీ అభ్యర్థి మాధవరం రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చారు. కౌతాళం బహిరంగ సభలో వైసీపీ మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్యకు చంద్రబాబు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

# సంధి రెడ్డి రామారావుకు ఘన సత్కారం

- తెదేపా జిల్లా పార్లమెంట్ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో
- పాల్గొన్న ప్రముఖ రాజకీయ నేతలు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఉమ్మడి కోవూరు శాసనసభ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తదితరులు



**నెల్లూరు, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :**

నెల్లూరు పార్లమెంటు న్యాయవాదుల సమావేశంలో ఉదయగిరి టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు ను జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆదివారం నాడు నెల్లూరు జిపిఆర్ గ్రాండ్ హోటల్ లో నెల్లూరు జిల్లా పార్లమెంట్ న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర లీగల్ సెల్ సెక్రెటరీ హరి నారాయణ జిల్లా అధ్యక్షులు రియాజ్ కలిసి ఉదయగిరి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు చేసిన సేవలను గుర్తించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి సమస్యని క్షుణ్ణంగా పరిశీలించి కోర్టు ద్వారా న్యాయం జరిగే వరకూ పోరాడుతున్న వ్యక్తి రామారావు అని అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎటువంటి న్యాయ సహాయం అవసరమైన ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పలా కాపాడుతున్నారని కొనియాడారు. అటువంటి ఉన్నత సేవ దృక్పథం కలిగినటువంటి వ్యక్తికి తమ చేతుల మీదగా సన్మానం చేయడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు జిల్లా ప్రముఖ టిడిపి నేతలు న్యాయవాదులు ఆకాంక్షించారు. సంధి రెడ్డి రామారావు సేవలను గుర్తు చేస్తూ పొగడ్తలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర , కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇతర నేతలు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా : డాక్టర్ చప్పిడి!

- పలువురు ఎన్డీయే కూటమి ప్రముఖ నేతలు అభినందనలు



**రామచంద్రపురం, ఏప్రిల్28 (శ్రీచక్ర) :**

పాయకరావుపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు గా డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు .ఈమేరకు తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశం మేరకు కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహ కార్యదర్శి అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావును పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్తగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావును జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ , రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ , పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి ,కోకో ఆర్డినేటర్ కటకం శెట్టి బాబి రూరల్ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివాసిరెడ్డి ఏసుదాసు, చంద్రబాబు నాయుడు టూర్ కోఆర్డినేటర్ పేరా బత్తుల రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిశ్రీనివాస్ బాబా కరప మండల అధ్యక్షులు దేవు వెంకన్న రూరల్ మండలం అధ్యక్షులు సీతయ్య దొర పలువురు ఈసందర్భంగా నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట నియోజకవర్గ అభ్యర్థి అయినటువంటి వంగలపూడి అనితని, కూటమి నాయకుల సహాయ సహకారాలతో అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి తనవంతు కృషి చేస్తానని ఈసందర్భంగా తెలియజేశారు.



# డిబిటి పద్ధతిలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే పింఛన్లు!


- దివ్యాంగులు,దీర్ఘకాలిక వ్యాది గ్రస్తులకు ఇంటివద్దకే ఫింఛన్లు పంపిణి
- కోనసీమ జిల్లాలో 2లక్షల 44వేల772మంది లబ్ధిదారులు
- 71 కోట్ల 22 లక్షల రూపాయలు మే1 తేదికి పంపిణీకి సిద్ధం
- కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా
- మే ,జూన్ నెలలకు సచివాలయ కార్యాలయం వద్ద పింఛన్లు పంపిణీ ఉండదు

**రామచంద్రపురం, ఏప్రిల్28(శ్రీచక్ర) :**

కోనసీమ జిల్లాలో మే, జూన్ నెలలకు సంబంధించిన సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు (డిబిటి)పద్ధతిలో నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేయనున్నట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలియజేసారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల పమేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును దృష్టిలో ఉంచుకొని మే , జూన్ నెలల్లో వివిధ రకాల సామాజిక పింఛనుల పంపిణీ చేసేందుకు పాటించవలసిన నిబంధనలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి ముఖ్య కార్యదర్శి జారీ చేసారు. ఈ తాజా నిబంధనల ప్రకారం పింఛను పంపిణీ మే 1 వ తేదీన ఉదయం నుండి 5 వ తేదీ వరకూ జిల్లా వ్యాప్తంగా చేపడతారు. ఈ నిబంధనల ప్రకారం సచివాలయ కార్యాలయం వద్ద ఎటువంటి పింఛను పంపిణీ కార్యక్రమం ఉండదు. పింఛను పంపిణీ ప్రధానంగా రెండు పద్ధతులలో జరుగుతుంది. ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) పద్ధతి లో మొదటి విధానంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమచేయట, రెండవ విధానంలో దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, మంచానికే పరిమితమైన వారు, సైనిక సంక్షేమ పింఛనులు పొందే వారికి ఇంటి వద్దనే నేరుగా సచివాలయం సిబ్బంది ద్వారా గత నెలలో వలె పింఛను పంపిణీ జరుగుతుంది. మొదటి పద్ధతిలో సాధారణ పింఛనుదారులకు వారి యొక్క ఆధార్ కార్డుతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్ ఖాతాకు మే 1వ తేదీ ఉదయం 8:30 నుండి 10.30 గంటల లోపు వారి యొక్క వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో నేరుగా పింఛను సొమ్ము జమ చేస్తారు. నేరుగా వ్యక్తిగత ఖాతాలో పింఛను సొమ్ములు జమ చేయబడిన లబ్ధిదారుల వివరాలు, ఏ బ్యాంకు ఖాతాకు జమ కాబడుతున్నవి అనే వివరాలు బ్యాంకు ఖాతాకు అనుసంధానమైన మొబైల్ నెంబర్ కు ఎస్ ఎం ఎస్ రూపంలో పంపుతారు. ఈ జాబితాలు గ్రామ,వార్డు సచివాలయంలో కూడా అందుబాటులో ఉంటాయి. ఒక వేళ బ్యాంకు అకౌంటుకు ఆధార్ అనుసంధానం కాని లబ్ధిదారులు ఎవరైనా ఉన్నట్లయితే, అటువంటి వారికి కూడా ఇంటివద్దనే సచివాలయ సిబ్బంది పింఛను చెల్లింపు చేస్తారు. ఇంటి వద్దనే నేరుగా పింఛను సొమ్ము పంపిణీ చేయవలసిన పింఛనుదారుల వివరాలు గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది మొబైల్ యాప్ లో అందుబాటులో ఉంటాయి. వీరికి సంబంధించిన సొమ్ము సెక్రటేరియట్ బ్యాంకు ఖాతాలో ఏప్రిల్ 30 వ తేదీన జమ అవుతుందన్నారు. ఈ నగదును పంచాయతీ సెక్రెటరీ డ్రాచేసి, సెక్రటేరియట్ సిబ్బంది ద్వారా లబ్ధిదారుని ఇంటివద్ద బయోమెట్రిక్ పద్ధతిలో ఎప్పటిలాగే చెల్లింపు చేస్తారు. ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో సాంకేతిక కారణాల వలన బ్యాంకు ఖాతాలో పింఛను సొమ్ము జమ కాని పక్షంలో. అటువంటి వారి జాబితాను మే 1 వ తేదీన తయారు చేసి, మే 2 తేదీన లేదా మే3 వ తేదీన వారికి కూడా నగదు రూపంలో నేరుగా ఇంటివద్దనే చెల్లింపులు జరుగుతాయి. కాబట్టి పింఛను లబ్ధిదారులు ఈ మార్పును గమనించ వలసిందిగా తెలియ జేసారు. ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో బ్యాంకు ఖాతాలో జమ అయిన సొమ్మును పింఛను దారులు వారి వీలుని బట్టి నేరుగా విత్ డ్రా చేసుకోవటం లేదా ఎ.టి.ఎం లో డ్రా చేసుకోవటం లేదా గ్రామంలోని బి.సి పాయింట్ ద్వారా విత్ డ్రా చేసుకోవచ్చన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా లో మే 1 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు మొత్తం 2,లక్షల 44,వేల 772 మంది పింఛనుదారులకు 71 కోట్ల 22 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



# అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలి!






- కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**రామచంద్రపురం, ఏప్రిల్28 (శ్రీచక్ర) :**

రాజకీయ పక్షాలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఓట్లను పొందటం కోసం కులం, మత పరమయిన భావాల పరంగా అభ్యర్థనలు చేయరాదన్నారు ఎన్నికల ప్రచారం కోసం మసీదులు, చర్చిలు, దేవాలయాలు లేక మరే ఆరాధనా ప్రదేశాలనూ వేదికగా ఉపయోగించ కూడదన్నారు ఇప్పటికే ఉన్న విభేదాలను మరింత పెంచేట్లు, లేక పరస్పర ద్వేషాన్ని సృజించేటట్లు, కులాలు, జాతుల మధ్య, మతపరమైన లేక భాషా పరమైన ఉద్రేకాలను కలిగించే ఏ రకమైన కార్యకలాపాలను రాజకీయ పార్టీగానీ, అభ్యర్థులు గానీ నిర్వహించ రాదన్నారు ఇతర పార్టీల నాయకులు , కార్యకర్తల గురించి వ్యక్తిగత జీవితపు విమర్శలు చేయరాదన్నారు. ఓటర్లకు లంచం ఇవ్వటం, ఓటర్లను బెదిరించటం, అసలు ఓటర్లకు బదులుగా వేరే వ్యక్తు లను ఓటర్లుగా వ్యవహరింపచేయ టం, పోలింగు స్టేషన్లకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, పోలింగు పూర్తవటా నికి నిర్ణయించిన సమయానికి ముందు 48 గంటల కాలంలోపబ్లిక్ మీటింగులు నిర్వ హించటం, , ఇళ్ల నుండి పోలింగు స్టేషను కు ఓటర్లను తీసుకురావటం తీసుకొని వెళ్లడం వంటివి చేయరా దన్నారు.జెండా కర్రలు నిలబెట్టటానికి, బ్యానరు తగిలించటానికి, నోటీసులు అతికించటానికి, నినాదాలు రాయటానికి, తత్ సంబంధమైన ఇతర పనులకు ఏ వ్యక్తి భూమి, భవనం, ప్రహరీగోడ వగైరాలను సదరువ్యక్తి అనుమతి లేకుండా వినియోగించటానికి ఏ రాజకీయ పార్టీగానీ, అభ్యర్థిగానీ తన అనుచరులను వినియోగించరాదన్నారు. ఇతర పార్టీలు నిర్వహించే ఊరేగింపులు సమావేశాలను భగ్నం చేయకుండా లేక అడ్డంకులు సృజించకుండా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు జాగ్రత్త వహించాల న్నా రు. ఒక రాజకీయ పార్టీ నిర్వహించే మీటింగులను మరోరాజకీయ పక్షానికి చెందిన కార్యకర్తలు, భగ్నం చేయడానికి ప్రయత్నించరాదు, మౌళికంగాగానీ, వ్రాతపూర్వకంగా గానీ ప్రశ్నలు వెయటం, తమపార్టీ కరపత్రాలను పంచటంగానీ చేయకూడదన్నారు. ఓ పార్టీ జారీచేసి అతికించిన పోస్టర్లను మరోపార్టీ కార్యకర్తలు తొలగించరాదన్నారు. పార్టీ లేక అభ్యర్థి స్థానిక పోలీసు అధికారులకు తగినంత సమయం ఉండేటట్లు ముందుగానే సభ నిర్వహించే ప్రదేశం, సమయాన్ని తెలియపర్చాలి, అందువల్ల పోలీసువారు ట్రాఫిక్ ను అదుపు చేయటానికి, శాంతిభద్రత పరిరక్షణకు చర్యలు చేపట్టడానికి అవకాశం ఉంటుంది..మంత్రులు తమ అధికారిక పర్యటనలు ఎన్నికల పవి కలిపి నిర్వ హించకుండా జాగ్రత్తపడాలి. ఆపైన ఎన్నికల పనికి పాలనా యంకాంగాన్ని, సిబ్బందినీ ఉపయోగించ రాదు. అధికారంలో ఉన్న పార్టీ ప్రయోజ నాలకోసం విమానాలు, హెలికాప్టర్లు, ఇతర వాహనాలు లాంటి రవాణా సౌకర్యాలను, పాలనా యంత్రాంగాన్ని, సిబ్బందిని వినియోగించరాదు.ఎన్నికల సభలు నిర్వహించటానికి ఉపయోగించే మైదానాలులాంటి పబ్లిక్ ప్రదేశాలను హెలికాప్టర్లు ఆగటానికి ఉపయోగిం చే హెలీప్యాట్లను తమకోసమే. వినియో గించుకోరాదు. ఇతర పార్టీలు, అభ్యర్థులు అలాంటి ప్రదేశాలను, సౌకర్యాలను అధికారంలో ఉన్న పార్టీ ఏ షరతులపై వాటిని ఉపయోగించు కుంటుందో. అవే షరతులపై ఇతర పార్టీలు, అభ్యర్థులు ఉపయోగించటానికి అయమతించాలి.అధికారంలో ఉన్న పార్టీ లేదా అభ్యర్థులు విశ్రాంతి గృహాలు, బంగ్లాలు లేక ఇతర ప్రభుత్వ వసతి సౌకర్యాలకు మాత్రమే వినియోగిం చుకోరాదని వివక్షా రహితమైన పద్ధతిలో మిగత పార్టీలూ, అభ్యర్థులు అలాంటి వసతి సౌకర్యాలను వినియోగించుకు నేందుకు అనుమతిం చాలి.వార్తాపత్రికల లోను, ఇతర మీడియాలలోను ప్రజాధనంతో ప్రకటనలు ఇవ్వరాదని ఎన్నికల సమయంలో పక్షపాతపూరితమైన రాజకీయ వార్తల కవరేజి ప్రచారం కోసం ప్రభుత్వ మాస్ మీడియాను ఉపయోగించి దుర్వినియోగానికి పాల్పడకూడదు. ప్రభుత్వ మాస్ మీడియాలో అధికారంలో ఉన్నపార్టీ విజయ అవకాశాలను మెరుగు పరచడానికి ప్రచారం కోసం పబ్లిసిటీ చేయరాదని కలెక్టర్ చూచించారు.

శ్రీచక్ర
సోమవారం । ఏప్రిల్ । 29 । 2024
Monday । 29 । April । 2024
email: sreechakratelugu@gmail.com


# కుక్కునూరులో కూటమి పొలికేక






- భారీ వాహనాలతో రోడ్ షో
- కదంతొక్కిన టీడీపీ-జనసేన-బీజేపీ నేతలు, కార్యకర్తలు
- గిరిజన నృత్యాలు, డప్పు మారుమోగిన కుక్కునూరు సెంటర్

**కుక్కునూరు, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :**


ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేశ్ యాదవ్, పోలవరం అసెంబ్లీ అభ్యర్థి చిర్రి బాలరాజుకు అడుగడుగునా అపూర్వ స్వాగతం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇద్దరు నేతలు కలిసి ఆదివారం నాడు కుక్కునూరు మండలంలోని నగరం, వేలేరు, పెద్దరాయి గూడెం, గణపవరం, తొండిపాక, అమరవరం, ఉప్పేరు, దామరచర్ల, చిరావల్లి, వింజరం, మారేడువాక, కివ్వాక, దాచావరం, గొమ్ముగూడెం గ్రామాలతోపాటు కుక్కునూరు సెంటర్ లో రోడ్ షో నిర్వహించారు. కూటమి నేతలను కుక్కునూరు పట్టణంలోకి ఆహ్వానిస్తూ పదుల సంఖ్యలో గిరిజన కళాకారులు సాంప్రదాయ నృత్యం ప్రదర్శించారు. డప్పు కళాకారుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వైసీపీ దుర్మార్గ పాలనను ఎండగడుతూ, రాబోయే కూటమి ప్రభుత్వంలో ప్రజలకు చేయబోయే మంచిని వివరిస్తూ ముందుకు కదిలిన నాయకులు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్ షో నిర్వహించారు. జిల్లాలో కూటమి అభ్యర్థులందరి విజయం ఖాయమని, రాష్ట్రంలో చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందని ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేయగా, పోలవరం నిర్మాణం పూర్తి కావాలన్నా, త్యాగధనులైన నిర్వాసితులకు పరిహారం అందాలన్నా కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అదేవిధంగా గా వైయస్ ఆర్ సీపీ నుంచి దాదాపుగా 500 కుటుంబాలు టిడిపి సిదాంతలు నచ్చి టిడిపి లోకి రావడం జరిగిందని ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి ఐ న పుట్టా మహేష్ యాదవ్ అన్నారు.

# రణబీర్ కపూర్, సాయి పల్లవి ఫొటోలు లీక్



రామాయణం కథాంశంగా ఇప్పటికే అన్ని భాషల్లో ఎన్నో సినిమాలు వచ్చాయి. ఇప్పుడు మరో సినిమా రాబోతోంది. బాలీవుడ్ లో 'రామాయణం' సినిమాను నిర్మిస్తున్నారు. ఆమిర్ ఖాన్ సూపర్ హిట్ సినిమా 'దంగల్'ను తెరకెక్కించిన దర్శకుడు నితేశ్ తివారీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించినప్పటికీ... తాజాగా ఎలాంటి అప్డేట్స్ ఇవ్వకుండానే సినిమా షూటింగ్ ను సైలెంట్ గా మొదలు పెట్టారు. ఈ చిత్రంలో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా కన్నడ స్టార్ హీరో యశ్ నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫొటోలు లీక్ అయ్యాయి. షూటింగ్ సెట్ లో ఈ ఫొటోలను ఎవరో తీశారు. ఈ ఫొటోల్లో సీతారాములుగా సాయిపల్లవి, రణబీర్ కపూర్ ముస్తాబై ఉన్నారు. ఒక ఫొటోలో రాముడి గెటప్ లో ఉన్న రణబీర్ కపూర్... పైన ఒక ఫుల్ కోట్ వంటిది వేసుకుని కారావాన్ నుంచి వెళ్తున్నట్టు ఉంది. ఈ ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సీత పాత్రలో సాయి పల్లవి చాలా అందంగా ఉందని ఆమె అభిమానులు కామెంట్ చేస్తున్నారు. మరోవైపు ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్, హాలీవుడ్ ఆస్కార్ విన్నర్ హన్స్ జిమ్మెర్ కలిసి సంగీతాన్ని అందిస్తున్నారు.

## మళ్లీ వచ్చేస్తున్న ప్రభుదేవా 'ప్రేమికుడు'.. 1న 300 థియేటర్లలో గ్రాండ్ రిలీజ్





సెన్సేషనల్ డైరెక్టర్ ఎస్. శంకర్-ప్రభుదేవా కాంబినేషన్‌లో మూడు దశాబ్దాల క్రితం వచ్చిన లవ్, పొలిటికల్ డ్రామా 'ప్రేమికుడు' సినిమా సృష్టించిన ప్రభంజనం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. నేటి యువతను దృష్టిలో పెట్టుకుని ఈ మూవీని మళ్లీ గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నారు. మే 1న 300కు పైగా థియేటర్లలో 4కే క్వాలిటీలో విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు రమణ, మురళీధర్ తెలిపారు. ఇప్పటికే ఓపెన్ అయిన బుకింగ్స్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోందని వారు తెలిపారు.

'ప్రేమికుడు' రీ రిలీజ్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్మాతలు మురళీధర్‌రెడ్డి, రమణ, లగడపాటి శ్రీనివాస్, శోభారాణి పాల్గొన్నారు. నగ్మ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో ఎస్పీ బాలసుబ్రమణ్యం, వడివేలు, రఘువరన్, గిరీష్ కర్నాడ్ ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ మూవీకి సంగీతం అందించారు. 30 సంవత్సరాల క్రితం వచ్చిన ప్రేమికుడు సినిమా అప్పట్లో యువతనే కాకుండా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. మ్యూజికల్ హిట్ అయిన ఈ సినిమాలోని పాటలు కూడా అప్పట్లో సెన్సేషన్ క్రియేట్ చేశాయి.

## ఉత్తమ విద్యార్థినికి ఆర్థికసాయం

- ఉన్నత చదువుల కోసం భరోసా
- మర్రిబోయిన. రాజేంద్ర హామీ



**కోట, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :**

ఇటీవలన విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన చిట్టేటి.ఐశ్వర్య అనే విద్యార్థినికి రాఘవాపురం గ్రామానికి చెందిన మర్రిబోయిన రాజేంద్ర 15 వేల రూపాయలను కంప్యూటర్ కోసం ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం కోట మండలంలోని రాఘవాపురం మర్రిబోయిన. రాజేంద్ర స్వగృహములో చిట్టేడు గ్రామానికి చెందిన చిట్టేటి.సురేష్,శ్రావణిల పెద్ద కుమార్తె చిట్టేటి.ఐశ్వర్య చిట్టేడు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి లో 531 మార్కులు సాధించిన సందర్భంగా వారి తల్లీ తండ్రులను అభినంధిచి కంప్యూటర్ కోసం 15000/- రూపాయలను అందించడం జరిగింది. అనంతరం మర్రిబోయిన రాజేంద్ర మాట్లాడుతూ భవిష్యత్ లో ఆమె ఉన్నత చదువుల కోసం సహకరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఐశ్వర్య తాను డాక్టర్ అయి పేదలకు ఉచిత వైద్య సేవ చేయడమే తన లక్ష్యం అని ఈ సందర్భంగా తెలియజేసింది. చిట్టేటి ఐశ్వర్య తండ్రి సురేష్ సొంత గ్రామమైన నాయుడుపేట సమీపంలో పున్నెపల్లి గ్రామం అని,చిన్న వయసులోనే తల్లి తండ్రులను కోల్పోయారనీ గుర్తు చేస్తూ అక్కడ నుండి వారి అమ్మమ్మ ,మేనమామ గ్రామమైన చిట్టేడు గ్రామంలో స్థిరపడి అప్పటి నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని మర్రిబోయిన.రాజేంద్ర తెలిపారు. అంతేకాకుండా తమ పాప ప్రభుత్వ పాఠశాలలో 531 మార్కులు సాధించడం మాకు చాలా సంతోషంగా వుందని తల్లిదండ్రులు చెప్పారు.

## నారా చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

- టిడిపి సీనియర్ నాయకులు నల్లపరెడ్డి.జగన్మోహన్ రెడ్డి



**కోట, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :**

మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని టిడిపి సీనియర్ నాయకులు నల్లపరెడ్డి.జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కోట పట్టణంలోని శ్యామ సుందర పురం కాలనీలో ఆదివారం సీనియర్ పొలిటికల్ లీడర్, టిడిపి నేత నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఇంటి ఇంటి ఎన్నికల ప్రచారం కు శ్రీకారం చుట్టారు. ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి గూడూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్,తిరుపతి కూటమి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి.వరప్రసాద్ రావు లకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలించాలని, రాష్ట్ర ముఖ్య మంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ను గెలిపించాలని కోరారు. అనంతరం జగన్మోహన్ రెడ్డిమాట్లాడుతూ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటరి కార్య నిర్వహణ కార్యదర్శి వాకా. విజయ్ భాస్కర్ రెడ్డి,టిడిపి కోట మండలం ఉపాధ్యక్షులు పల్లె మల్లు. వెంకట కృష్ణ రెడ్డి,బ్రాహ్మణ సంఘం కార్యదర్శి రాంమోహన్,టిడిపి యువ నేత మోహన్,సుబ్బారావు,సీనియర్ టీడీపీ నాయకులు మీజూరు. మల్లికార్జున రావు, కారిమేటి.నాగేశ్వరావు, కార్తికేయ మినరల్స్ అధినేత రాయపు.సుబ్రహ్మణ్యం, శ్రవణ్ కుమార్,టిడిపి నాయుకులు,కార్యకర్తలు, నల్లపరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.